

సూర్యాపేటలో ఐటీ హబ్ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చిత్రంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ వెంకట్రావ్

# భానుపురిలో అభివృద్ధి జాతర

- ఒకేరోజు నాలుగు ప్రారంభోత్సవాలు, మూడు శంకుస్థాపనలు
- హాజరైన మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి

బొడ్రాయిబజార్, అక్టోబర్ 2 : రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సోమవారం జిల్లాకేంద్రంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి వందల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. జిల్లాకేంద్రంలోని జమ్మిగడ్డలో ముందుగా యూడీసీ నిధులు రూ.118 కోట్లతో నిర్మించిన మురుగునీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. రూ.2.02 కోట్లతో చేపట్టిన ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, కేసారం ఫేజ్-1లో రూ.23.23కోట్లతో నిర్మించిన 384ఇండ్లు, కేసారం ఫేజ్-2లో రూ 29.04కోట్లతో నిర్మించిన 480 డబుల్ బెడ్రూం ఇండ్లు, పట్టణ ప్రగతి నిధులు రూ.4కోట్లతో నిర్మించిన మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్, మహిళా కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.30కోట్లతో పట్టణంలో ప్రధాన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, అమృత్ 2.0నిధులు రూ.361.77కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సరఫరా పైప్‌లైన్ పనులు, ఐడీసీ నిధులు రూ.2కోట్లతో దోబీఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, అడీషనల్ కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మహాత్ముడికి ఘన నివాళి

సూర్యాపేట అర్బన్ : అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా హెలీప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన మహాత్ముడి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, ఎమ్మెల్యేలు కిశోర్‌కుమార్, సైదిరెడ్డి, మల్లయ్య యాదవ్, అధికారులు కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అడీషనల్ కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



సూర్యాపేటలో ఐటీ ఉద్యోగులతో మాట్లాడుతున్న మంత్రులు కేటీఆర్, జగదీశ్డ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్, కలెక్టర్ వెంకట్రావ్

## ఐటీ ఉద్యోగులతో మంత్రి కేటీఆర్ చిట్‌చాట్

- రానున్న రోజుల్లో పేట హబ్‌ను మరింత విస్తరిస్తామని హామీ

సూర్యాపేట, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ) : సూర్యాపేట పాత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐటీ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఐటీ హబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐటీ హబ్‌లో ఏర్పాటు చేసిన 15కంపెనీలకు సంబంధించిన ఆఫీసులను ఒక్కొక్కటిగా మంత్రులు ప్రారంభించారు. ప్రతి కార్యాలయంలో ఉద్యోగులతో మంత్రి కేటీఆర్ ఇంగ్లీశ్‌లో మాట్లాడడగా అదే రీతిన ఐటీ ఉద్యోగులు సమాధానాలు ఇచ్చారు. మీరంతా ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. వారిలో కొందరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చామని చెప్పడంతో ఇంగ్లీశ్ బాగా మాట్లాడుతున్నారని, గోఎహెడ్.. సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ బాగా పొంది విధులు బాగా నిర్వర్తించాలి.. మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు భవిష్యత్ భరోసా ఈ ఐటీ హబ్ అని ఉన్నతోద్యోగాలు చదివి మహా నగరాల్లో చేసే ఉద్యోగులతో సమానంగా మీ ప్రాంతంలోనే అన్ని హంగులతో కూడుకున్న ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ముఖ్య పట్టణాల్లో సూర్యాపేట ఒకటని ఐటీ హబ్‌కు మరికొన్ని కంపెనీలు రానున్నట్లు వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని మంత్రులు కేటీఆర్‌తో పాటు జగదీశ్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి అత్యధికంగా ఇంజినీరింగ్ విద్య చదువుతుండడంతో ప్రభుత్వం ఐటీ పార్కులను జిల్లాలకు విస్తరిస్తున్నామని, అన్ని స్థాయిల పిల్లలకు క్వాలిటీతో కూడుకున్న ఐటీ పరిశ్రమలు తెస్తామని హామీనిచ్చారు. ఇప్పటికే అన్ని కోర్సులకు సంబంధించి కంపెనీలు వస్తున్నాయని, భవిష్యత్‌లో 5వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా చేస్తామన్నారు.



సూర్యాపేట జిల్లాకేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి చిత్రంలో ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే కిశోర్



గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి



ఐటీ కంపెనీల ప్రతినిధులకు మంజూరు పత్రాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్



సూర్యాపేటలో సభా వేదికపై మంత్రి కేటీఆర్ మీద ఒట్టు వేసి డబుల్ బెడ్రూమ్ ఇంటి కోసం ఎవరికీ పైసా లంచం ఇవ్వలేదని చెప్తున్న సంగీత



సూర్యాపేటలో డబుల్ బెడ్రూం ఇంటి మంజూరు పత్రం అందుకున్న సంతోషంలో ముస్లిం కుటుంబం. వేదికపై మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి

## లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

జిల్లాకేంద్రంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభంతో పాటు శంకుస్థాపనలు చేసిన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి కేటీఆర్ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించారు. 804 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. వీధుల్లో చెప్పులు కుట్టుకునే 18మంది దళితులకు దళిత బంధు చెక్కులు, మెయిన్ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన 22మందికి ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌లో షాపులను కేటాయిస్తూ మంజూరు పత్రాలు అందజేశారు.